# కొత్త సలహాదారుడి నియామకం

"శేషయ్యా ?"

"ప్రభూ !"

"ఎవరోయి ఈ ఆసామీ ?"

"చిత్తం — బొంబాయినుంచి వచ్చాట్టండి — ఏవో టాయిలెట్ సామాను—సెంటు పూతలూ, మెరుగులూ—తయారు చేసే కంపెనీకి ఏజంటుటండి—"

"ఏమంటాడు ఇంతకీ—"

"తన కంపెనీ సరుకులను ప్రోత్సహించమని తమర్ని వేడుకుందుకు వచ్చాట్టండి—"

"ఏమిటో ఆ సరుకులు — చూడకండా, మనకి అవసరమో లేదో తెలుసుకోకండా—?"

"చిత్తం! ఆ తోలు పెట్టెనిండా శాంపిల్సు వేసుకు వచ్చాడండి—తమరికి చూపెట్టడానికి—"

"చూపమను—"

♦ ♦ ♦

"ఇవి ముఖ్యంగా తమ దేవిగారికి అత్యవసరమైనవనీ, ఆమె చూసి పరీక్షించ దగినవనీ చెబుతున్నాడండి—"

"అయితే నాకు పనికొచ్చేవేవీ లేవన్నమాట అతడి దగ్గర—"

"తమకీ పనికి వస్తాయండి—కాని, ఇవి ముఖ్యంగా ఆడవారి సౌందర్యం ఇనుమడింప జేయడానికి ఉపయోగిస్తాయిటండి—దేవిగారికి కబురు చేయిస్తాను—ఆవిడ వచ్చి చూసుకుంటారు—"

♦ ♦ ♦

"శేషయ్యా! దేవి వచ్చింది — ఇద్దరం కూడా చూస్తాం—తోలు పెట్టె విప్పమను—"

"చిత్తం—"

"అదేమిటిట ?"

"దేవిగారు అత్యవసరంగా ఉపయోగించాల్సిన ఆరు పై పూతలలోనూ ఇది మొదటిదని చెబుతున్నాడండి—ఏజంటు—"

"ఓహో !"

"ఇది కొంచం జిడ్డుగా వుంటుందిటండి — దీన్ని కోల్డు క్రీం అని అంటారుట. ఇది రాత్రి నిదురించే ముందు ముఖానికి పులుముకుంటారుటండి సౌందర్యవతులు—"

"సౌందర్యవతులు—అవును—దేవి సౌందర్యవతే—కాదు శేషయ్యా ?"

"చిత్తం చిత్తం ! కాదని ఎవరన్నారండి ?"

"సరి ! ఆ పైన ?"

"ప్రొద్దుటికి ముఖంలో వుండే దోషాలన్నీ హరించి పోతాయిటండి—"

"రాత్రి పూసుకున్న ఆ జిడ్డుతో — అంతేకదూ అతడ నేదీ ?"

"చిత్తం చిత్తం! ఆ పైన, ఉదయం కాగానే—దేవిగారు హంసతూలికాతల్పం మీంచి లేవగానే సబ్బుతో ఆ జిడ్డునంతా పోగొట్టుకోవాల్నటండి"

"అవును. పోగొట్టుకోవాలి — ఆ జిడ్డు."

హాయ

"ఆ పైన—ఈ రెండో సీసాలోని—వేనిషింగ్ క్రీం—ఇది పూయగానే అదృశ్యమై పోయి—ఆహ్లాదాన్నిస్తుందిటండి—"

"అదీ జిడ్డుగానే వుంటుందా ?"

"ఉండదుటండి. పూసే పూయడంతోనే అదృశ్యమై పోయి—"

"ఆహ్లాదకరంగా వుంటుంది—కదూ ?"

"అవునండి. ఆ పైన — ఈ డబ్బాలో నున్న పౌడరు—ముఖానికి అద్దుకుంటారుటండి — సౌందర్యవతులు—"

"దేవి సౌందర్యవతే — తప్పకుండా అద్దుకుంటుంది — సరే! ఆ తర్వాత ?"

"దీన్ని లిప్ స్టిక్ అంటారుటండి — ఏజంటు చెబుతున్నాడు—దీన్ని పెదిమలకు పట్టిస్తే పెదిమలు లక్కలాగ అవుతాయిటండి—"

"తెలుసు తెలుసు—ఆ మధ్య గవర్నరు పెళ్లాం వేసుకోగా చూశాను — అవును. లక్కలాగే వుంటాయి పెదిమలు—"

"దీన్ని చెక్కిళ్లలోకి కూడా కాస్త మర్దనా

చేస్తే కెంపులు తాటించినట్టుగా వుంటాయిటండి సౌందర్యవతుల మొహాలు—"

"ఉండవల్సిందే—"

"ఆపైన—ఇది నెయిల్ పాలిష్ అనేదిటండి—దీన్ని పూస్తే నఖాలు ఎర్రగా ఆరుద్ర పురుగులలా వుంటాయిటండి—"

"నిజమే. ఇన్నాళ్లనుంచీ వీటి ఉపయోగమే ఎరగదు దేవి—పిచ్చి పిల్ల! అవన్నీ ఏమిటి ?"

"ఏవేవో సబ్బులూ, రక్తస్రావాన్ని అరికట్టే మందులూ, సెంట్లూ, తలనూనెలూ — రకానికి ఒక్కొక్కటి పరీక్షించండి—"

"బావున్నాయి !"

"ఇది వేనిటీ బేగ్‌టండి—సౌందర్యవతుల హస్త భూషణంట—"

"చక్కగా వుంది, ముద్దొస్తూంది—"

"దేవిగారు దీన్ని చాలా ప్రేమిస్తారని చెబుతున్నాడండి ఏజంటు—"

"ఇంకా ఏమంటాడు ?"

"తొందరపడ వద్దంటున్నాడండి—"

"ఇంకా ఏమైనా చూబిసాడటనా ?"

"ఏవేవో ప్రఖ్యాత సుందరీమణుల ఫోటోలూ, అభిప్రాయాలూ చూబించి, వినిపిస్తున్నాడండి—"

◆ ◆ ◆

"ఈ ఫోటోలలో వారంతా ఇంత సౌందర్యం కలిగివుండటం ఈ కంపెనీవారి దయవల్లనే అనీ, వారు ఇచ్చిన అభిప్రాయాలన్నీ భావి సౌందర్యవతుల అభ్యున్నతికి తోడుపడతాయనీ నేను తప్పకుండా నమ్ముతున్నాను శేషయ్యా—"

"హృదయపూర్వక వందనాలు తమకి సమర్పించమంటున్నాడండి ఏజంటు."

"సంతోషం."

"తమరి శెలవైతే దేవిగారికి ఏవో కొన్ని సలహాలు ఇవ్వదలుచుకున్నాట్టండి—"

"ఏమిటవీ—కానిమ్మను త్వరగా—"

"దేవిగారు ప్రపంచ మహా సౌందర్యవతులలో మిన్నగా భావింపబడాల్నంటే ఆమె ఎప్పుడూ ఈ కంపెనీ సరుకులను విడిచి వుండకూడదంటాడండి—"

"ఊఁ !"

"యుద్ధకాలమైనప్పటికీ దేవిగారికి కావలసినంత ఈ టాయిలెట్ సామగ్రి విరివిగా సరఫరా అయ్యేటట్టుగా కంపెనీవారితో మాట్లాడి ఏర్పాటు చేస్తా




# తళతళలాడే

## కండ్లు....

అవి ఆరోగ్యానికి లక్షణాలు. మీ ఆరోగ్యాన్నీ అందాన్నీ కాపాడుకొనేందుకు ఉత్తమ ఆరోగ్య పోషక రసాయనం శాంతి అశోక సేవించండి. దానిలోని రసాయన వస్తువులకు తోడు అనేక శతాబ్దాలనుంచి స్త్రీ వ్యాధులకు ఉత్తమ ఔషధమని ప్రశిద్ధికెక్కిన దేశీయ ఓషధి అశోక చేరి వున్నది.

**శాంతి అశోక**

*ఉత్తమ గర్భాశయ రోగనివారిణి*

శాంతి కుటీరం

తణుకు—పశ్చిమ గోదావరిజిల్లా.

సోల్ ఏజంట్లు:— శ్రీ కృష్ణా జనరల్ స్టోర్సు, తణుకు

సౌత్ ఇండియాకు ఏజంట్లు:—

స్వీట్‌హోము, సేల్సు & సర్వీస్

3, బందరువీధి, జి. టి., మద్రాసు.

నని వాగానం చేస్తున్నాడండి—"

"చేస్తున్నాడా — సరే!"

"దేవిగారు మాత్రం ఈ ముద్దులు మూటగట్టే వుంటే బేగ్‌ను ఇరవై నాలుగ్గంటలూ తమ దగ్గిరనే వేసిచుకుని, దాన్ని ఎప్పుడూ నిండుగా వుంచి, దిన చర్యలలో, సాంఘిక కార్యక్రమాలలో, ఇంటా, వంటా, బయటా, అంతటా ఎప్పుడూ ఈ సౌందర్య సామగ్రిని ఉపయోగిస్తూ వుండాలని సలహా ఇస్తున్నాడండి—"

"సరే, ఇంకా ఏమంటాడు?"

"ఎవరేనా సౌందర్యవతులు దేవిగారిని చూడ వచ్చినా, దేవిగారే బయలుదేరి ఎవరేనా సౌందర్యవతులను చూడబోయినా సౌందర్యం తగ్గిపోకండా అడపా తడపా, కనీసం అయిదు నిమిషాల కొకమారు ఈ సాధన సామగ్రులను ఉపయోగిస్తూవుండ వల్సిందని హెచ్చరిస్తున్నాడండి—"

"ఉ—"

"వీటన్నిటిలోనూ ఈ పౌడరు గుణాలు చాలా మహిమాన్వితమైనవనీ, ఎందరో సౌందర్యవతుల పరువు మర్యాదలను ఇది అనేక క్లిష్ట పరిస్థితులలో కాపాడివున్నదనీ, దాన్ని కాదని ఏ సౌందర్యవతీ అయిదు నిముషాలపాటు సౌందర్యవతిగా ఉండ లేదనీ, ఎవరితో ప్రసంగిస్తున్నా సరే, ఏమి చేస్తున్నాసరే ఒక్కమారు చాటుగా వెళ్లి అవకాశం చేసుకుని ఇది కాస్త కాస్త ముఖానికి అద్దుకుని వస్తూండాలనీ ఏజంటు తిరిగి హెచ్చరిస్తున్నాడండి—"

"ఎంత మంచివాడు!"

"ఇలాగ అనేక విధాల ఈ సామగ్రులను ఉపయోగిస్తూ, సౌందర్యం విషయంలో అప్రమత్తత గలిగి ప్రవర్తిస్తూవుంటే—శ్రీ కంపెనీవారి దయవలన దేవిగారికి త్వరలోనే అంతర్జాతీయ అఖండ సౌందర్యవతుల సౌందర్య పోటీలో ప్రథమ బహుమానం లభించవచ్చని అభిప్రాయపడుతూ ఈ ఏజంటు ఇంతటితో ఈ అర్జీ ఫారంమీద తమ దస్కత్తును వుంచి అడ్వాన్సును దయచేయమని కోరుతున్నాడండి—"

"చాలా మంచివాడోయ్ శేషయ్యా!"

"అవునండి."

"అయితే శేషయ్యా-దేవి ఏమిటో అంటూంది చూడూ—"

"ఇవన్నీ ఏమిటో ఆవిడకి చాలా గందరగోళంగానూ, బాదరబందీగానూ కనిపిస్తున్నాయని శెలవిస్తున్నారండి దేవిగారు."

"పిచ్చి పిల్ల!"

"ఇవన్నీ ఉపయోగించాల్సిన అవసరం ఆమెకు కలగలేదనీ, ఆమె సౌందర్యం ఇవన్నీ లేకండానే వర్ధిల్లగలదనీ దేవిగారు అభిప్రాయపడుతున్నారండి—"

"వట్టి అమాయకురాలు — ఏజంటు నించున్నాడు పాపం!—"

"ముఖానికి జిడ్డు పూసుకుని, సబ్బుతో దాన్ని కడిగి, ఆ తర్వాత మరొకటేదో పూసి, దానిపైన ఏదో జల్లి ఆహ్లాదం, అందం తెచ్చి పెట్టుకోవలసినంత అవసరం ఆమెకు లేదనీ, గోరింటాకుతో వ్రేళ్ళనూ, తోటలో పూసిన సంపెంగల తైలంతోనూ, జాజి, పువ్వు వెలగ, రోజా మొదలైన పుష్పాలతోనూ శిరోజాలను అలంకరించుకోనే నేర్పు, అవకాశం ఆమెకు పూర్తిగా వుందనీ, అందుచేత ఈ ఏజంటును వెంటనే పంపించెయ్యమనీ దేవిగారు శెలవిస్తున్నారండి—"

"పిచ్చి పిల్ల! దానికేమి తెలుసునోయి శేషయ్యా?"

"ఏమోనండి! ఏజంటును వెళ్ళిపొమ్మంటేనే మంచిదేమో!"

"దాని పిచ్చిని నువ్వు ఎగసన దోస్తున్నావు — శేషయ్యా! క్రిందటి పోటీ సీజన్‌లో ఇవన్నీ ఉపయోగించడం చాతగాక దేవి దెబ్బతింది - ఈ మారు అలా జరగనిస్తానా—ఆ ఏజంటును ఒక నెల ఇక్కడే వుండి పొమ్మను — మన ఖర్చులమీద!"

"చిత్తం! ప్రభువువారి శెలవు! అయితే అతడికూడా ఒక బెర్తు రిజర్వు చేయిస్తానండి — పోటీకి!"

ఇళ్లన్నీ కేవలం
టి. టి. ఇంగువ మయం
సైన్సుపికె
టి. టి
మిక్సికి యింగువ